AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir .No .34 /2023 /SP/TS** **Dated: 21-12-2023**

## విపత్తు నిర్వహణ (Disaster Management) – 2024 సంవత్సర ప్రణాళిక

భగవాన్ బాబా వారి అనంత ఆశీస్సులతో, 2024 సంవత్సరానికి విపత్తు నిర్వహణ (Disaster Management) విభాగంలో ఈ క్రింది కార్యక్రమములు నిర్వహించుటకు నిర్ణయించనైనది. జిల్లా అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, జిల్లా ఇంచార్జీ లు, సమన్వయ కర్తలు అందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించి, ప్రణాళిక విజయవంతం చేయాలని మనవి.

### 1. జిల్లా విపత్తునిర్వహణ బృందముల ఏర్పాటు – శిక్షణ (Training and formation of District Disaster Management (DDM) Teams)

జాతీయ విపత్తు నిర్వహణ పథకం ప్రకారం, ప్రతి జిల్లాలో సుశిక్షితులైన జిల్లా విపత్తు నిర్వహణ బృందములు ఏర్పరచి , అన్ని అత్యవసర పరిస్థితులలో, విపత్తు ఎదుర్కొనుటకు సిద్ధం చేయాలి.

(a) ఈ క్రింద తెలియపరచిన విధంగా, శిక్షణ ఏర్పాటుచేయుటకు నిర్ణయించనైనది.

**Training schedule table :** Schedule of DM training – 2024

| Sl. No. | Venue& Organising Dist. | Dates | Districts covered |
|---|---|---|---|
| 1 | Mahbubnagar | 20.01.2024& 21.01.24 | Mahbubnagar, Nagarkurnool, Wanaparthy, Jogulamba Gadwal, Narayanpet |
| 2 | Hyderabad | 27.01.2024& 28.01.2024 | Hyderabad, Medchal, Rangareddy, Sangareddy, Vikarabad, Medak, Nalgonda, Suryapet, Yadadri Bhuvanagiri |
| 3 | Karimnagar | 10.02.2024& 11.02.2024 | Karimnagar, Peddapalle, Jagtial, Sircila, Mancherial, Komarambheem Asifabad, Jayashankar Bhupalapally, Siddipet, Nizamabad, Nirmal, Adilabad, Kamareddy |
| 4 | Waranagal Urban | 17.02.2024& 18.02.2024 | Warangal-Urban, Warangal-Rural, Mehbubabad, Bhadradri Kothagudem, Khammam, Jangaon, Mulugu, |

(b) భగవాన్ బాబా వారి దివ్య ఆశీస్సులతో 2002 నుండి విపత్తు నిర్వహణ (DM) కార్యక్రమము, విపత్తు నిర్వహణ సేవలు ప్రారంభింపబడ్డాయి.

(c) శిక్షణకు, పై షెడ్యూల్ ప్రకారం, ప్రతి జిల్లా నుండి 10 మంది సేవాదళ్ సభ్యులు తప్పకుండా హాజరు కావలెను.

(d) ఈ సేవ చాలా సాహసోపేతమైనది కావున, యువకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వవలెను. అయితే, అర్హులైన వారు ఉంటే, వయసుతో నిమిత్తం లేకుండా అందరూ ఆహ్వానితులే.

(e) ఆసక్తి కలిగి ఉండడం, శారీరకంగా మానసికంగా ధృడంగా ఉండడం, మన సంస్థ పిలుపు ఇవ్వగానే, తమ సమయాన్ని కేటాయించి మన రాష్ట్రంలో ఎక్కడ విపత్తు ఏర్పడినా (అవసరమైతే, ఇతర రాష్ట్రాలలో) వెంటనే సేవలలో పాల్గొనగలగడం నిజమైన అర్హతలు.

(f) తమ జిల్లాలో DM శిక్షణలో పాల్గొనాలి/ శిక్షణ నిర్వహించాలి

(g) ఇదివరకే DM శిక్షణ పొందిన వారు కూడా  పాల్గొనవచ్చు

(h) ఈ కార్యక్రమం యువత ప్రాధాన్యత గల కార్యక్రమం కావున, సేవాదళ్ ఎంపికలో, శిక్షణలో రాష్ట్ర మరియు జిల్లా యువజన సమన్వయ కర్తలు చురుకుగా పాల్గొనవలెను.

(I) జిల్లా యువజన సమన్వయ కర్త DYC లేదా JDYC ఇప్పటినుండి జిల్లా విపత్తు నిర్వహణ ఇంచార్జీ (DM Incharge ) గా వ్యవహరిస్తారు.

( j.) ఇప్పటివరకు DM శిక్షణ పొందని రాష్ట్ర, జిల్లా సంస్థాగత బాధ్యులు , అఖిల భారత అధ్యక్షుల సూచన మేరకు, పై షెడ్యూల్ లో  వీలుగా ఉన్నపుడు శిక్షణ పొందగలరు.

(k.)  జిల్లానుండి శిక్షణకు పంపుతున్న వారి పేరు, అడ్రెస్స్, ఫోన్ నంబర్, పూర్తి వివరాలు సంబధిత జిల్లా అధ్యక్షులు 15 జనవరి 2024 లోపు DM ఆక్టివిటీ ఇంచార్జీ శ్రీ ఆర్. కృష్ణ కుమార్ (మొబైల్ : 9000994660) కు పంపగలరు.

## 2. జిల్లాస్థాయి DM శిక్షణ

a. సంస్థలోని సేవాదళ్ అందరినీ విపత్తు నిర్వహణలో శిక్షణ పూర్తి చేయించి, తద్వారా  భక్తులు, విద్యార్థులకు శిక్షణ పొందిన సేవాదళ్ ద్వారా అవగాహన కల్పించడం ద్వారా అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు మరియు ఆపదల నుండి సాధ్యమైనంత వరకు రక్షణ కల్పించవచ్చు. అందువల్ల జిల్లా విపత్తు నిర్వహణ బృందము వారు జిల్లా, సమితి, కళాశాల, పాఠశాల స్థాయిలలో అవగాహన కార్యక్రమములు నిర్వహించవలెను.

...3,

( b.) చిన్న సమూహములుగా ( cluster ) ఏర్పాటు చేసిన జిల్లాలు శిక్షణ నిర్వహించడంలో ఒకరికొకరు సహాయం చేసుకోవచ్చు. విపత్తు సమయంలో జిల్లాలు కలసి పనిచేయుటకు, ఇది ఒక దీర్ఘకాలిక లక్ష్యంగా ఉపయోగపడుతుంది.

(c.) అవసరాన్ని బట్టి, తొలుత, రాష్ట్ర స్థాయి నుండి ఒక శిక్షకుడు జిల్లాలకు అందుబాటులో ఉంటాడు.

(d.) జిల్లా / కార్యనిర్వహక అధ్యక్షులు జిల్లా యువజన విభాగం సమన్వయ కర్త/ సహ సమన్వయ కర్తల సహాయంతో, 4 నెలలకు ఒకసారి శిక్షణ నిర్వహించవలెను.

(e.) విపత్తు నిర్వహణ/ విపత్తు అవగాహన శిక్షణ కార్యక్రమ ములు (ముఖ్యంగా జనరల్ పబ్లిక్ ) నిర్వహించినప్పుడు, శ్రీ సత్యసాయి సేవా సంస్థల గురించి, మానవతా విలువల గురించి, శ్రీవారి బోధలు గురించి క్లుప్తంగా వివరించండి. స్వచ్ఛత నుండి దివ్యత వరకు, ప్రేమతరు లాంటి సేవా కార్య క్రమాలలో వారిని ( జనరల్ పబ్లిక్) పాల్గొనేలా ప్రోత్సహించడం ద్వారా సంస్థకు చేరువయ్యేలా స్ఫూర్తి అందించవచ్చు.

(f). DM (విపత్తు నిర్వహణ) మరియు DA (విపత్తు అవగాహన) శిక్షణ సామాన్య ప్రజానీకానికి కూడా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ద్వారా నిర్వహించాలని, డైరెక్టర్ జనరల్, స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్, ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు పదే పదే కోరుతుండడం మన బాధ్యతను పెంచిందని గుర్తుంచుకోవాలి.

అందువలన, సంస్థలోని ఆక్టివ్ సేవాదళ్ సభ్యుల నుండి బాధ్యులు వరకు అందరూ విపత్తు నిర్వహణ, విపత్తు అవగాహన అంశాలపై ఆసక్తి కనబరిచి, ఉత్సాహంతో పాల్గొని, ఇట్టి మహత్తర సేవాకార్యక్రమ నిర్వహణలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచాలని కోరుతున్నాను.

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి. వెంకట్రావు

రాష్ట్ర అధ్యక్షులు